అది మణిమయ త్రికూట పర్వతం. దానికి అల్లంత దూరంలో అటవీ ప్రాంతం. అక్కడ ఒక గజేంద్రుడు. ఆయన నడిచే కొండ. చుట్టూ చుట్టుకొని నడుస్తున్న ఆడ ఏనుగుల సహస్రాలు. వాటి మధ్య ఠీవిగా దర్పంగా యవ్వన బలంతో నడిచే గజేంద్రుడు. అనురాగయోగాన్ని పండించుకుంటూ లోకాన్ని మరిచి సరస్సు వద్దకు వచ్చే ఏనుగుల గుంపు. ఆటపాటల్లో పడ్డాయి నీళ్లు చల్లుకున్నాయి. వాటి రస విహారానికి సరస్సు రంగ భూమి అయ్యింది, అల్లకల్లోలమైంది, రస ఒల్లోలమైంది. ఉన్నట్టుండి ఆ ఏనుగుని అక్కడున్న ఒక పెద్ద మకర ఏనుగు పాదాన్ని గట్టిగా పట్టుకుని సరసులోకి ఏడవడం మొదలుపెట్టింది. గజేంద్రుడు తన శక్తినంతటినీ వినియోగించి ఒడ్డుకు రావడానికి ప్రయత్నించాడు. ఆడ ఏనుగులు నిస్సహాయంగా నిలబడ్డాయి.

అలా ఏనుగుకి మొసలి కి మధ్యన జరిగిన పోరాటం వేల సంవత్సరాలు జరిగింది. ఏనుగు అలసిపోయింది. దేహం శిథిలం అయిపొయింది, శక్తి తగ్గిపోయింది. జీవశక్తి నిర్జీవం అయిపోతుంది. ఆ సమయంలో ఒకసారి తన బాధని తన ఘోషని వినిపించుకుంటూ 'కావె వరదా సంరక్షింపు భక్తద్రాత్మకా' అని మహా విష్ణువుని వేడుకుంది. మహావిష్ణువు అల వైకుంఠపురంలో శేష తల్పం మీద రమా వినోదియై ఉన్నవాడు. గజేంద్రుని బాధని ఆలోచించి హుటాహుటిన బయలుదేరతాడు. అతని వెంబడే, అతను ఆ సాయంలో చేత్తో పట్టుకున్న లక్ష్మీ దేవి చీరకొంగుని కూడా వదిలిపెట్టలేదు. ముందు విష్ణువు ఆ తరువాత లక్ష్మీ దేవి. ఆ తరువాత గరుత్మంతుడు. ఇలా మొత్తం వైకుంఠం మొత్తం కదిలి వస్తున్నటువంటి తరుణం. కదలి వచ్చి తాను గజేంద్రుడిని కాపాడటం కోసం తన చక్రాయుధాన్ని ఉపయోగించి మొసలిని చంపి , గజేంద్రుడి శరీరాన్ని నిమిరి ఆయనకున్న చల్లని స్పర్శతో గాయాలన్నీ పోగొట్టి మళ్ళా మాములుగా చేసాడు.

ఒక ఏనుగు నేపథ్యంగా బాగా వుంటుంది. ఆర్ధత్రాణ పరాయణత్వాన్ని చెప్తున్న కథ. దీనికి రంగస్థలంగా భూ నభో అంతరాల మధ్యన జరిగిన కథగా మనం చెప్పొవచ్చు. అంటే ఎక్కడ త్రికూట పర్వతం , ఎక్కడ వైకుంఠం, ఎక్కడ శ్రీ మహా విష్ణువు , ఎక్కడ గజేంద్రుడు ఎక్కడ సరస్సు వీటికి మధ్యన జరిగిన కథలో భూ నభో తరాళాల రంగస్థలంలో జరిగిన కథ. ఈ విలక్షణ ప్రబోధాల నుంచి భక్తి ప్రభోదాన్ని వ్యాస మహర్షి బోధిస్తే , తెలుగు వాళ్లకు పోతన తనదైన శైలిలో తనను తాను మార్చి థానే గజేంద్రుడై విక్ళలుడైన భయచిత్తుడై కంపితుడై ఆర్తి పొంది రాసినటువంటి రచనగా ఇది కనిపిస్తుంది.

ఈ గజేంద్ర మోక్షణం కథలో ఒక సాధారణమైన చేతన స్థాయిలో ఉన్న ఒకానొక ఏనుగు పిలిస్తే ఆర్త త్రాణపరాయణుడైన స్వామి వస్తాడా ? వాటికి భక్తి తెలుసా అనే మీమాంస సాధారణంగా ఉత్పన్నం అవుతుంది. దానికి ఈ సందర్భంలో మనం గుర్తు చేసుకోవాలిసింది శంకర భగవత్పాదులు చెప్పిన ఒక గొప్ప మాట ఇక్కడ చెప్పాలి.

నరత్వం దేవత్వం నగ వన మృగత్వం మశకతా

పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జననమ్ |
సదా త్వత్పాదాబ్జ స్మరణ పరమానన్ద లహరీ
విహారాసక్తం చేత్ హృదయమిహ కిం తేన వపుషా

దాంట్లో శంకర భగవత్పాదులు చెప్పింది ఏంటంటే స్వామీ నువ్వు నన్ను మృగంగా పుట్టించు, కీటకంగా పుట్టించు , ఈ నరుడి రూపంగా పుట్టించు నువ్వు ఏ రకంగా పుట్టించు పర్లేదు కానీ , నా మనసు మాత్రం నీ మీద లగ్నమై భక్తి మనస్కమై ఉంది , నీ పాదములు తలుచుకుని నేను ఆనంద ప్రవాహంలో ఓలలాడేటట్టు చూడు స్వామి. ఆ శ్లోకం చివర్లో చెప్పిన మాట ఏమిటంటే, ఏ జన్మ అయితే ఏముంది ఏ కీటకం జన్మ, పశు జన్మలో భగవంతుడి పాదములు ఆశ్రయించే మనసు ఉన్నప్పుడు ఏ జన్మ అయినా ఒక్కటే. మార్పు అనేది శరీరంలో ఉన్న మార్పు మాత్రమే . 'కిమ్ తేన వపుషా ' అంటే శరీరంతో పెద్ద పనేముండదు అని. అంటే శరీరం ప్రధానము కాదు. లగ్నమైన మనస్సు ప్రధానమని భగవద్భక్తి గురించి శంకరాచార్యులు వారు చెప్పిన మాట. ఇక్కడ కూడా మనం గజేంద్రుడు అయ్యుండొచ్చు అతను శాప వశాన కష్టాలు పది ఉన్నాడు అని చెప్తున్నారు.

ఈ కథలో చిత్రంగా మనం యవ్వన ప్రాదర్భ వేళలో అలాగే అనేక సమయాల్లో మనమంత వాళ్ళం లేమని మనం విర్రవీగడం మనం చూస్తాం. ఏ సందర్భంలో కూడా కోట్లాది ఏనుగులతో కలిసి తిరుగుతూ ఇదే జీవితం అనుకుని తన కండ సిరికి మగసిరి ఎదురు లేదు అనుకుని జీవిస్తున్నటువంటి గజరాజు ఎంత బలహీనుడూ , మకర పట్టుకున్నప్పుడు తరువాత అప్పుడు తెలుస్తుంది. అందుకే శంకర భగవత్పాదులవారు శ్లోకంలో నరసింహ స్వామిని స్తుతిస్తూ సంసారజలధిలోకి నన్ను ఈడ్చుకుపోతున్న మొసలి చేతిలో నేను పడ్డాను అని వాపోతారు.

ఇంకొకటి. శరణాగతికి ముందు రెండు దశలు ఉన్నాయి. యవ్వనోల్బణంలో విర్రవీగే దశ, తనకు ఎదురు లేదు అనుకునే దశ. తాను ఎంత బలహీనుడో తెలిసినప్పుడు స్పందించే దశ ఒకటి ఉంటుంది. అప్పుడు తెలుగు వారికి పోతన వారు పెట్టినటువంటి మహత్తరమైన బిక్ష, 'ఎవరిచే జనించి' అనేటటువంటి సుప్రసిద్ధమైన పద్యం వస్తుంది.

ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీన మై
యెవ్వనియందు డిందు పరమేశ్వరు డెవ్వడు మూలకారణం
బెవ్వ డనాది మధ్య లయు డెవ్వడు సర్వము దాన యైన వా
డెవ్వడు వాని నాత్మభవు నీశ్వరునే శరణంబు వేడెదన్

దీంట్లో ఆయన చెప్పినటువంటి విశేషం ఏమిటంటే , ఇది యావత్ భూమండలంలో మొత్తం నరజాతికి పనికొచ్చేటటువంటి పద్యం. అంటే ప్రధానంగా ఈ మతస్థులకు మాత్రమే, ఈ ధర్మాన్ని పాటించేవారికి మాత్రమే పనికొస్తోంది అనేది లేదు.

ఈ లోకం ఎవరిని వలన, ఎవరితో కలిసి ఉంటుందో , ఎవరి వలన లయం పొందుతోందో అటువంటి పరమాత్మకు నేను నమస్కరిస్తున్నాను.

ఇది అందరికీ వర్తించేటటువంటిది. ఇంకొక భగవంతుడిని గుర్తించిన వర్ణన 76 పద్యంలో

స్వామిని ఒక నటుడుగా చెప్తాడు. నటుడు అనేక వేషాలు వేస్తాడు. అనేక రూపాలలో కనపడతాడు. ఈ నటుడు వెనుక ఉన్న అసలు ఎవరికీ తెలియదు.

నర్తకుని భంగి బెక్కగు
మూర్తులతో నెవ్వడాడు, మునులుస్ దివిజుల్
గీర్తింప నేర రెవ్వని
వర్తన మొరు లెరుగ, రట్టి వాని నుతింతుస్

అలా యావత్ ప్రపంచానికి నరజాతికి కూడా పనికొచ్చేటటువంటి పద్యాలను చెప్పారు.

ఈ గజేంద్ర మోక్షణం కథలో ఇంకొక విశేషణం ఏమిటంటే, భగవంతుడి యొక్క ఆర్త త్రాణ పరాయణత్వాన్ని గురించినటువంటి విశేషమైనటువంటి కథ. అంటే భగవంతుడికి భక్తుడు చెందుతాడా, లేదా భక్తుడు భగవంతుడికి చెందుతాడా అంటే, భగవంతుడు భాగవత విధేయుడు. అంటే భక్తులకు విధేయుడు అని చెప్పొకోవచ్చు. కాబట్టి ఆయన ఎప్పుడూ భక్తులకు ఆపద కలుగుతుందో వాళ్ళని కాపాడటానికి తాను సర్వం మరిచి సర్వం విడిచి ఆఖరికి వైకుంఠాన్ని శ్రీ సతి ని కూడా వదిలేసి తన భక్తుడిని కాపాడటానికి పరిగెత్తుకొస్తాడనేది దీంట్లో ఉంటుంది. అంటే పాహి పాహి అన్న గజరాజు ఎంత ఆర్తి గొప్పది. నేను కాపాడతాను" అని అభయం ఇచ్చిన పరమాత్మకు కూడా అంతే ఉంటుంది. తల్లి బిడ్డని కాపాడినట్టు పరమాత్మకు కూడా , లోకాన్ని ఆర్త తారాయణ పరాయణత్వంతో కూడా ఇంటులో చాలా చక్కని సన్నివేశాలతో చెప్పాడు. మొట్టమొదట ఆయన బయలుదేరినప్పుడు ఎలా ఉన్నారు , తరువాత ఎలా ఉన్నారు అన్నదానికి 95,96 పద్యాలు చాలా విశేషంగా చెప్పాడు.

–

అల వైకుంఠపురంబులో నగరిలో నా మూల సౌధంబు దా
పల మందారవనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలో
త్పల పర్యంక రమావినోది యగు నాపన్న ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము "పాహిపాహి" యనఁ గుయ్యాలించి సంరంభియై. – 95

సిరికిం జెప్పఁడు; శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁ; డే
పరివారంబునుఁ జీరఁ; డభ్రగపతిం బన్నింపఁ; డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు; వివాద ప్రోత్థిత శ్రీ కుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై –96

ఆ సంఘటనను గురించి అక్కడ లక్ష్మి దేవి ఈయన ఇంత వేగంగా పరిగెడుతూ ఉంటే ఏమి జరిగింది అనటానికి నిజంగా మనసు ఎరిగిన ఇల్లాలు, మనసులో హృదయ లక్ష్మి గా ఉన్నటువంటి లక్ష్మీ ఏమనుకున్నది అన్నది 100వ పద్యంలో విశేషంగా కనపడుతుంది.

–

తన వేంచేయు పదంబు బేర్కోన ల్ దనాథస్త్రీ జనాలాపముల్

వినెనో , మురకచులు ముచ్చిలించిరో ఖలుల్ వేద ప్రపంచ0బులన్

దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో , భక్తులం

గాని చక్రాయుధు డేడి. చూపుడని ధిక్కారించిలో దుర్జనుల్

t

ఈ కథని ఆలకించిన, ఆలపించినా పూర్తి ఫలం .. కష్టాలు పోతాయి .. సుఖాలు వస్తాయి .. ఈ కథను గురించి చెప్పేటప్పుడు ఒక మంచి మాటను శుక మహర్షికి , విష్ణుమూర్తి సెలవిచ్చాడు అని చెప్తూ , ఫలశ్రుతిగా ఏముంది అనేది ఆ పరమాత్మ చెప్పాడు. ఫలశ్రుతి అంటే ఆ కథ చదవడం వలన ఉన్న ఉపయోగం ఏమిటి అన్నది.

ఓ రాజా ! నీకు నేను వివరించిన విష్ణు మహిమతో కూడిన ఈ గజేంద్ర మోక్షం కథని వినేవారికి కీర్తి పెరుగుతుంది. పాపాలు పరిహారమవుతాయి. చెడ్డకలలు తొలగిపోతాయి. దుఖాలు దూరమవుతాయి. ప్రతి దినమూ ఉదయమే లేచి పవిత్రమైన నియమంతో నిర్మలమైన మనస్సుతో ఈ కథను చదివితే బ్రహ్మణులకు గొప్పధనమూ సుఖమూ

కలుగుతాయి. ఆపదలు అంతరిస్తాయి. శుభాలు వృద్ధి చెందుతాయి. మోక్షం సులభ్యమౌతుంది – అని ఆనందంగా విష్ణువు సెలవిచ్చినాడు.

ఇంకొక విశేషం ఏమిటంటే ఈ దేశంలో గజేంద్ర మోక్షణం నేపథ్యంలో ఒక గొప్ప అంశాన్ని మనకు పోతనగారు పరిచయం చేస్తారు. ఒకప్పుడు మన దేశంలో తెల్లతెల్లవారుతూ ఉండగానే నిద్రలేచినప్పుడు ఏమి చేసేవాళ్ళు. దిన చర్య ఎలా ఉండాలి? ఏమి చేశ్వరు అన్నదానికి శాస్త్రోక్తంగా లిఖించబడిన దినచర్య తో పాటు , సంప్రదాయోక్తంగా లికించబడినటువంటి దినచర్య ఉంది. ఒక వ్యక్తి మంచం నుండి లేస్తూ నే ఏమి గుర్తు చేఉస్కోవాలి అన్నదానికి ఒక వచనం రాశారు. దానికి కూడా మనం అనువాదం ఇక్కడ ఊటంకించాలి. ఇలాంటి దినచర్య ఉండేది అన్నదానికి ఆధారం మనకు రాయవాచకం లో కనపడుతుంది. కృష్ణదేవరాయలు లేచేటప్పుడు ఏమేమి చేసేవారు, అన్నదానికి ఇక్కడ పేర్కొన్న చాలా అంశాలు వినపడుతున్నాయి. నిద్రలేస్తూ భగవంతుడిని , సప్త సముద్రాలని , యావద్భూమండలాన్ని తలుచుకుని లేచేవాళ్ళు. పరమభాగవతోత్తములను తలుచుకొని లేవాలని పోతనగారి ఆప్తవాక్యం. దేహమే జీవుడు అనుకుని, ఇహలోకంలో బలము శక్తి యుక్తి అనే స్థితి నుంచి ఈ దేహము ఈ బలము అశాశ్వతం. వీటిని వెనుక నిలబడి పెంజేటికవ్వల వెయ్యి వెలుగుల వాడికి చేతులెత్తి మొక్కండి అనేది అద్భుతమైనసదేశం గజేంద్రమోక్షణంలో ఉంది.

దీంట్లో మనకు శబ్ద చమత్కారాలు , అర్ధ చమత్కారాలు , పద్య చమత్కారాలు వందలు వేలు. ముఖ్యంగా పద్య శిల్పాన్ని గురించి ఒక్క మాట మాట్లాడుకోవాలి. ఆయన రాసినటువంటి పద్యం ఏమిటంటే , ఒక విషయాన్నీ ఏ వ్యక్తికైనా చెప్పాలనుకున్నప్పుడు అందంగా చెప్పులనుకుంటాం . అందగామా చెప్పాలనుకున్నప్పుడు కొన్ని మాటలని , విషెష్ణణలు , ధ్వనులు , శ్లేషాలు వాడతారు. మనకు అనుభూతిని పొందినటువంటి సౌందర్యాన్ని సాదాసీదా మాటలతో చెప్పాలేమా అన్నది ప్రశ్న. దీనిని మన ఆలోచన ఎంత ఉదాత్తంగా , ఎంత రసబంధురంగాఉందో. మన ఊహాశక్తి ఎంతఎత్తుకు ఎగరాలన్నా వాటికి శబ్దాల రెక్కలు కావాలి., అంతా అందమైన శబ్దం , వాటి వెనుక నాదానుసంధానం చేసే బంధము ఉంటేనే అది అమృతమయమవుతుంది. అలాంటి పద్య శిల్పానికి పోతన పుట్టినిల్లు. అదే పోతన గారు సాధించిన విజయం.

దీనిని వెంపర శ్రీనివాస మూర్తి గారు చాలా అద్భుతమైన ప్రయత్నం చేసి ఒజ్జవంతులైన రచయితలని ఆహ్వానించి ఆ రచనల్లో మేలుబంతుల్లాంటి రచనలు స్వీకరించి. కావ్యానికి చక్కని పరిచయం చేశారు. ముఖ్యంగా కావ్య పరిచయం అనేది ఆయన అత్యంత సహజంగా జరగాలి, ఆ పరిచయం జరగడం అనేది , పూలతోట పక్కన నడుస్తున్న మనిషికి పూల పరిమళం ద్వారా పూలతలను పరిచయం చేస్తుందో. అలాగే వ్యాఖ్యాతలైన ఈ రచయితలు వాళ్ళు చెప్పాలనుకుంటున్నవంటి కవి యొక్క ఆంతర్యాన్ని, కవి యొక్క రసమయమైన హృదయాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నం చేశారు. ప్రతివ్యాసం మానవహారంగా వచ్చింది. వెంపరాల శ్రీనివాస మూర్తిగారు మరింత సాహితీవ్రతులై మరిన్ని చక్కని ప్రయత్నాలు కొనసాగించాలని, అందుకు సామజవరదుడు సామజ వరగమనుడై ఆశీస్సులు అందించాలని కోరుతున్నారు.